

## ఎన్నికల నియమావళి ని ప్రతి సర్పంచ్, వార్డ్ అభ్యర్థులు కచ్చితంగా పాటించాలి ' ఎన్నికల పరిశీల కులు శేషగిరిరావు

**కల్హే ర్. 10. డిసెంబర్ ప్రజా జ్యోతి**..సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లో ని ప్రతి గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు ప్రతి ఒక్క అభ్యర్థులు తప్పకుండా ప్రభుత్వ నియమ నీ అనుసారాలను ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అనుకరణ చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పనిసరిగా నియమావళి పాటించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు శేషగిరిరావు సూచించారు. కల్హేర్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఖర్చు వివరాలు ప్రతిరోజు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





గురువారం 11 డిసెంబర్ 2025 | పేజీలు : 10




## బాండ్ పేపర్ తో ఎన్నికల ప్రచారం....



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 10:** తనను గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిపిస్తే ఇచ్చిన హామీల మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామస్థులకు రాసిచ్చిన బాండ్ పేపర్ తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు, మండలంలోని గుండ్లపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎల్కంటి కవిత వినోద్ కుమార్. గ్రామంలో గల ప్రధాన సమస్యలతో పాటు గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ బాండ్ పేపర్ చూపిస్తూ తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలతో పాటు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని బాండ్ పేపర్ హామీలతో గ్రామ ప్రజలను ఓట్లు అభర్థిస్తున్నారు.

## 4లక్షల భరోసా చెక్కు.. అందజేత

### 200 ప్రీమియం పేద కుటుంబానికి ఆసరా

### ఎస్బిఐ బ్యాంకు చీఫ్ మేనేజర్ హరినాథ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలోని ఎల్లారెడ్డి గూడ తాండకు చెందిన ఎస్బిఐ పాలసీ ఖాతాదారు మాలోత్ ప్రవీణ్ ఈనెల 5 తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించగా, (పిఏఐ)పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 'సాధారణ భీమా' ద్వారా క్లైమ్ అయిన నగదును నామిని పేరిట పాలసీదారుని తల్లి మాలోత్ బుజ్జికి బుధవారం స్థానిక ఎస్బిఐ బ్యాంకులో చీఫ్ మేనేజర్ హరినాథ్ చేతుల మీదుగా 4లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. కేవలం 200 రూపాయల ప్రీమియం ఒక పేద కుటుంబానికి పెద్ద ఆసరాగా నిలుస్తూ, నాలుగు లక్షల భరోసా కల్పించిందన్నారు. కష్టకాలంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఎంత అండగా నిలుస్తాయో ఈ ఘటనే నిదర్శనం అని తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా





### బి ఆర్ ఎస్ అభ్యర్థి కరంట్ రాజగౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 10:** ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి... రెండోసారి ఆశీర్వదించండి... ఎమ్మెల్యే సునీతా రెడ్డి సహకారంతో కొల్చారం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కొల్చారం బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్, మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న కొల్చారంలో మంగళవారం గుర్తుల కేటాయింపు పూర్తి కావడంతో బుధవారం ఉదయం శ్రీ భద్రకాళి వీరభద్ర దేవాలయం, మఠం శివాలయంలో పోటీలో ఉన్న వార్డు మెంబర్ అభ్యర్థులు, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరపున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు ఎర్రోళ్ల శ్రీనివాస్, కోరంపల్లి గోపి, ఎండుగుల అంజనీపుత్ర కృష్ణ, మంగళ సిద్దు, చింతల కృష్ణ, వనమాల శ్రీధర్, సాతెల్లి షేకులు, నీరుడి శివయ్య, వల్లె కిరణ్, గడ్డం యాదగిరి, దుర్గా ప్రసాద్ గౌడ్, ఆశమొల్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోళ్ల చెన్నయ్య, చౌరీ గారి చిన్న రాములు, చౌరీ గారి భాస్కర్, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, అర్కెల నాగయ్య, గ్యాస్ కృష్ణ, నేరెళ్ల చంటయ్య, ఆశన్న గారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మనోహర్, గుండు లక్ష్మి నారాయణ, ముత్యం అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిపేట్ బస్టాప్ వద్ద జరిగిన హత్య కేసులో నిందితుడు అరెస్ట్






**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 10** తూప్రాన్ పరిధిలోని లింగారెడ్డిపేట్ బస్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటనపై పోలీసులు వేగంగా స్పందించారు. కేసు నమోదైన కొన్ని గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపినట్లు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా సిఐ మాట్లాడుతూ విచారణలో నిందితుడు పేరు ర్యాపని హనుమంతు (40), తండ్రి మాదయ్య, కులం వడ్డెర, వృత్తి స్క్రాప్ సేకరణ, నివాసం ధర్మరావ్‌పేట్ గ్రామం, సదాశివనగర్ మండలం, కామారెడ్డి జిల్లా అని తెలిపాడు. కుటుంబ సమస్యల కారణంగా అతను రోడ్ల ప్రక్కన దొరికే స్క్రాప్‌తో జీవనం కొనసాగిస్తూ, గత రెండు నెలలుగా తూప్రాన్ టోల్ గేట్ సమీపంలో స్క్రాప్ సేకరించుకుంటూ, రాత్రిళ్లు లింగారెడ్డిపేట్ బస్టాప్‌లోనే గడుపుతున్నట్లు వెల్లడించాడు.

గత 20 రోజులుగా అదే బస్టాప్ వద్ద మరో గుర్తుతెలియని వ్యక్తి కూడా ఉండేవాడని, అతను తన సేకరించిన స్క్రాప్‌ను దొంగతనంగా తీసుకెళ్లి అమ్మడం వల్ల తీవ్ర ఆగ్రహం పెంచుకున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఈ క్రమంలో హత్య చేయాలని నిశ్చయించుకున్నట్లు విచారణలో వెల్లడించాడు. మద్యం మత్తులో నిద్రిస్తున్న ఆ వ్యక్తిని, హనుమంతు ముందుగా తాళ్లతో చేతులు %–% కాళ్ళు కట్టి, కట్టెతో తలపై దెబ్బ కొట్టాడు. దాంతో చనిపోకపోవడంతో తన వద్ద ఉన్న నల్ల తాడుతో గొంతు బిగించి హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అనంతరం గుర్తు పట్టకుండా ఉండేందుకు శవానికి మంట పెట్టినట్లు తెలిపాడు. ఈ సమయంలో అక్కడ గస్తీ డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది అనిల్, ఉమేష్ మంటలను గమనించి వెంటనే సమాచారం తూప్రాన్ సీఐ, ఎస్ఐ కి తెలియజేశారు. అధికారులు అక్కడికి చేరుకొని నిందితుడిని ప్రశ్నించగా భయంతో మొత్తం ఘటనను ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.



## మంగల్పర్తి సర్పంచ్‌గా సంధ్యా రామకృష్ణారావు ఏకగ్రీవ ఎన్నిక

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్10** వెల్దుర్తి మండలం మంగల్పర్తి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవికి బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదటగా ఈ పదవికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, పోటీలో ఉన్న ఇద్దరు మహిళా అభ్యర్థులు మంగళవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో సంధ్యా రామకృష్ణారావు ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఏకగ్రీవ ఎన్నిక నేపథ్యంలో గ్రామంలో ఆనందం నెలకొంది. అభ్యర్థి ఇంటి వద్ద స్థానికులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో చేరి శుభాకాంక్షలు తెలుపుతూ రంగోలీలతో, పూలదండలతో వేడుకలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సర్పంచ్‌గా ఎన్నికైన సంధ్యా రామకృష్ణారావు తెలిపారు.గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ఆమె ఎన్నికను అభినందిస్తూ గ్రామం అభివృద్ధి దిశగా కొత్త అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## సేవాలాల్ మహారాజ్ భవాని మాత అడుగుజాడలో నడవాలి దిన దిన అభివృద్ధి చెందాలి గుబ్బపు మచ్చేందర్



**నారాయణఖేడ్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం ఎడ్ల రేగడి తాండ లో సంత్ సేవాలాల్ మహారాజ్ భవాని మాత మందిరాన్ని బుధవారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్రపు మర్చందర్ దర్శించుకుని అనంతరం అక్కడ ఆలయ పీఠాధిపతి మంగ చంద్ మహారాజ్ ని దర్శించుకున్నరు. అనంతరం జి యంఆర్ పౌండేషన్ ఛైర్మెన్ గుబ్బపు మచ్చేందర్ మట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ భవాని మాత అడుగుజాడలో నడవాలని దిన దిన అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంగ్టి మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,కృష్ణాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్యా సాగర్,కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,ఎడ్ల రేగడి తాండ తాజా మాజీ సర్పంచ్ బలరాం నాయక్, నారాయణఖేడ్ మున్సిపల్ 8త్ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారం,జి యం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి,సంజు సాగర్,రాజు నాయక్,ప్రేమ్ సింగ్,గల్య నాయక్, శంకర్ నాయక్,రామచందర్, బాబు సింగ్,పండరి లాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కోసం మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

**నారాయణఖేడ్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)** టైలరింగ్ లో మహిళలకు ఉచిత శిక్షణ డిసెంబర్ 19 నుండి ప్రారంభం అవుతుందని,గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా టైలరింగ్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పనా శిక్షణ కేంద్రం (%ాదీ×=ాజు×%) డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వారు ఈ శిక్షణకు అర్హులు కారని తెలిపారు.

తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 సం,, నిండి ఉండి 45 సం,, వయసు గల మహిళలు ఇందుకు అర్హులు, ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత గల సర్టిఫికెట్లు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డ్, 4 పాస్ ఫొటోలతో సంప్రదించగలరని, సంప్రదించాల్సిన చిరునామా స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం బైపాస్ రోడ్ సంగారెడ్డి. దరఖాస్తులను, 9490103390 కు వాట్సాప్ కూడా చేయవచ్చుని, డిసెంబర్ 19 నుండి నెల రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు, శిక్షణ కాలంలో వసతి, భోజనం పూర్తిగా ఉచితం. మెదక్, సంగారెడ్డి జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మహిళలకు టైలరింగ్ లో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ అభివృద్ధి, ఖాతాల నిర్వహణ సంభాషణ నైపుణ్యాలలో శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత టైలరింగ్ కిట్టు ఇవ్వబడునన్నారు..

# కోనాపూర్ సర్పంచ్ ఎన్నికలు ఉంగరం గుర్తు ముమ్మర ప్రచారం

## సర్పంచ్ అభ్యర్థి కిచ్చయ్య గారి అరుణ వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం,,,,

## గ్రామ అభివృద్ధి తమ ఆశయం,,,



**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 10** మండలంలోని అత్యంత రాజకీయ నాయకులకు నిలవైన కోనాపూర్ గ్రామంలో ఏడుగురు సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉండగా రెడ్డి సామాజిక వర్గానికి మొదటి నుంచి కూడా ఆనవాదిగా నాయకత్వం లభిస్తుంది ఓసి జనరల్ గా వచ్చిన ఈ స్థానంలో రెడ్డిలతో పాటు బీసీలు ఎస్సీలు కూడా రంగంలో ఉన్నారు. కానీ కిచ్చయ్య గారి అరుణ వెంకటరెడ్డి ఉంగరం గుర్తుతో ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్నామని అన్నారు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామ పంచాయతీలో భాగంగా ఉన్న చిన్నతండ పెద్దతండ లలో బుధవారం ముమ్మరంగా ప్రచారం చేశారు.

# ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలి

## అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహణ. డాక్టర్ డిగ్గే బాబు



**కల్హే ర్. 10. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజవర్గం లో ప్రపంచ మానవ హక్కులను కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని. ప్రపంచంలోని వేదము లేకుండా.తెల్లా నలుపు జాతి భేదం ఆడా మగా తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండడానికి ప్రతి ఒక్క మానవ కర్తవ్యం అని డాక్టర్ డీకే బాబు మాట్లాడుతూ. ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కో ఆర్డినేటర్ . పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ డీకే బాబు .దేశంలో ప్రతి వ్యక్తి హక్కులను రక్షించడం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందరికీ చేరేలా చూడడం మన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం సమాజం మొత్తం చైతన్యంతో ముందుకు రావాలని, అన్యాయానికి గురయ్యే వారికి చట్టపరమైన రక్షణ అందించడంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారువిభిన్న వర్గాల ప్రజలు, యువతలో హక్కులపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, అంతర్జాతీయ దినోత్సవాలు ఈ భావనను మరింత బలపరుస్తాయని చెప్పారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం, రక్షణ అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్, ఆనంద్, ఎం. ఏ ఖైసర్, సురేష్ గౌడ్, నవీన్ యువతరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసం యువతరం నాయకుని రాజకీయ ప్రవేశం,

**,, ప్రగతి ధర్మారంలో కోతుల బెడదను తొలగిస్తాను,,**

**,, నిరుద్యోగ యువతరం కోసం శాశ్వత పరిష్కారం,,**

**, ఇల్లు లేని పేదలకు గ్రామ స్థలంలో ఉచిత ఇల్లు,,,,,,**

**పదో తరగతి పరీక్షలు ధర్మారంలోనే,,**

**, కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి సంతోష్ రెడ్డి,,,**

ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 10 ప్రగతి ధర్మారం గ్రామంలో గతంలో ఎందరో సర్పంచులకు ప్రజాప్రతినిధులకు ధర్మారం ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన వారి పదవీకాలంలో ధర్మారంలోని సమస్యలు గానీ అభివృద్ధి పనులు గాని ఏ మాత్రం జరగలేదని మళ్లీ అదే పెద్ద నాయకులు ప్రజల ముందుకు వచ్చి సర్పంచి పదవిని కోరుకుంటున్నారన్నారు కానీ ఈసారి యువతరం నాయకులకు ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు .ప్రగతి ధర్మారం సర్పంచ్ అభ్యర్థి సంతోష్ రెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రస్తుతం ఉన్న కోతుల బెడదను శాశ్వతంగా తొలగిస్తానని వాటికి 1,80,000 తో ఇనుప బోను నువ్వు తయారు చేయించి కోతులు పట్టి ధర్మారంలో ఉన్న వారికి శాశ్వతమైన జీవనోపాధి కల్పిస్తానని అన్నారు కోతులను దూరంగా ఉన్న పెద్ద అడివిలో పంపించి కోతుల బెడద లేకుండా చేస్తానని అన్నారు. ఇప్పటివరకు గ్రామాభివృద్ధి కానీ ఇంత జరిగినా ఆర్థికంగా కొన్ని కుటుంబాలు ఇంకా దారిద్ర రేఖ అడుగుభాగం లో ఉన్నాయని అందుకోసం యువతరానికి ఫ్యాక్టరీని తప్పనిసరిగా తీసుకువచ్చి వారికి జీవనోపాధి కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మంచినీటి బాధలు సిసి రోడ్లను పూర్తి చేయడం మురుగు కాలువల నిర్మాణం చేసి ధర్మానం గ్రామాన్ని పట్టణంగా తీర్చి దిద్దుతానన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారు అన్నారు. వారికి గ్రామ పంచాయితీ పరిధిలోని స్థలంలో ఉచితంగా ఇళ్ల నిర్మాణం చేయించి ఇస్తానని వాగ్దానం చేశారు. ధర్మారం గ్రామం నుండి ఇతర గ్రామాల్లో పదో తరగతి పరీక్ష రాయడానికి విద్యార్థులకు ఇబ్బందులు. ఏర్పడుతున్నాయని గ్రామంలోని నిర్వహించడానికి ఆరు నెలలు నీ కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచిగా ఎన్నుకోవాలని ఆయన ప్రార్థించారు.



# ప్రతి ఒక్కరి కర్తవ్యం.! యువతరాన్ని సర్వనాశనం చేస్తున్న మాదాక దరవ్యాలు దుర అలవాట్ల అవగాహన!

## లైంగిక వేధింపులు మహిళలపై కఠిన శిక్షలు ఉంటాయ

## మహిళ నాశ ముకా భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ఉమేరా

**కల్హే ర్. 10. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ప్రత్యేక నషా ముక్త కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నేటి యువతరం చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను కుటుంబాలను సర్వనాశనం చేస్తున్నారని అందుకు కారణమైన మాదకద్రగాల నుండి విముక్తి పొందడానికే నాసాముక్త భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ ఇన్చార్జి హెచ్ఎం రాజశేఖర్ అన్నారు ..ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్య శాఖ, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నారాయణ ఖేడ్ బాలల హక్కులు,చట్టలపైన, పిల్లల రక్షణ మరియు భద్రత అంశాల(బాల్య వివాహాలు, బాలల పైన లైంగిక వేదింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకర్మిక నిర్మూలన, ఫైర్ సేఫ్టీ, విపత్తుల నుండి జాగ్రత్త సైబర్ క్రైమ్, సైబర్ బిల్లింగ్, పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు ఎన్ విఠల్ జే ప్రకాష్ ., మరియు నాశముక్తు భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ఉమేరా,ఎన్ హెజ్. టి డబ్ల్యూ నర్సింలు,హేడ్ కానిస్టేబుల్ రవీందర్ ఉపాధ్యాయులు రాజయ్య, చంద్ర శేఖర్ ఆచార్య,హమీద్ , విద్యార్థులు పాల్గొన్నారు




## సర్పంచ్ తండా గ్రామ పంచాయతీ ఏకగ్రీవం

**సిర్గాపూర్ డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సర్పంచ్ తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి మంజుల వినోద్, 8 వార్డు స్థానాల అభ్యర్థులు ఏకగ్రీవ మయ్యారని స్టేజ్ వన్ అధికారులు తెలిపారు. 1వ వార్డు బలిరాం, 2.అశోక్ నేనావత్, 3.మీరాబాయి, 4. సుజాత జాదవ్, 5.అశోక్ కేతావత్, 6.రేణుక శంకర్, 7.రాజు, 8వ వార్డు ప్రమీలబాయి ఎన్నికయ్యారు. తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ అభ్యర్థి మంజుల తెలిపారు. ఇందులో బాబు నాయక్ తండా వాసులు ఉన్నారు.



# ఆరు వార్డులలో ఏకగ్రీవం....

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 10:** శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామపంచాయతీలో ఎనిమిది వార్డు స్థానాలు ఉండగా అందులో నుండి ఆరు స్థానాలు ఏకగ్రీవం అయినట్లు మండల అధికారులు ప్రకటించారు.ఎదుల్లాపూర్ మొదటి వార్డు నామినేషన్ దాఖలు చేసిన గోసికే సాయిలు నామినేషన్ ఒక్కటే ఉండడంతో ఏకగ్రీవం అయింది. రెండో వార్డు నుండి పులుగం నవ్య, మూడో వార్డు నుండి మేకల యాదరెడ్డి ఏకగ్రీవమయ్యారు. నాలుగో వార్డు నుండి కల్లూరి సత్యకళ,ఆరో వార్డు నుండి పైసం నర్సిములు, ఎనిమిదో వార్డు నుండి కల్లూరి సహాదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల ఎన్నికల అధికారులు ప్రకటించారు.మిగతా రెండు వార్డులకు, సర్పంచ్ స్థానానికి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు ఏకగ్రీవమైన.ఆరు మంది వార్డు



సభ్యులను బుధవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,సర్పంచ్ అభ్యర్థి కల్లూరి హనుమంతారావు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుసభ్యులతో పాటు ఎన్నిక కాబోయే వార్డు సభ్యులు సైతం గ్రామాబి వృద్ధిలో సంపూర్ణ సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి వెంకటేష్, సునందరెడ్డి, మండల నాయకులు మర్రి మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.